## క్లుప్తంగా

### జాన్‌పహాడ్ దర్గాలో మాజీ ఎమ్మెల్యే ప్రార్థనలు



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి తదితరులు

**పాలకవీడు :** మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను ఆదివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని జాన్‌పహాడ్ సైదులు బాబాను మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పూజారి జానీ ఆధ్వర్యంలో సైదులుబాబా సమాదులపై చాదర్ దట్టీలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నీమానాయక్, శ్రీకాంత్, శోభన్ తదితరులు ఉన్నారు.

### లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



నన్నేసాహెబ్, అధ్యక్షుడు



గన్నా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి

**చిలుకూరు :** మండల కేంద్రంలో ది చిలుకూరు లారీ, డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ నన్నే సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా గన్నా ప్రసాద్, కోశాధికారిగా అసోజు సూరి, ఉపాధ్యక్షులుగా కొడారు హరీష్, కుమ్మరబోయిన రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా షేక్ సందానిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు గుండు నరసింహాగౌడ్, వెంకటనారాయణ, నాయకులు కనగాల నాగేశ్వరరావు, కూనం కృష్ణ, నర్సింహారావు, శ్రీనివాస్‌రావు, లారీ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

### సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు నిర్మాణ పనులు పారంభిస్తున్న జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య

**నేరేడుచర్ల :** మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధుల నుంచి మంజూరైన రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.సైదులు, మాగంటి సైదులు, శ్రీను, అంజి, తురక సైదులు, వారాల సైదులు, మహేష్, వెంకటేశ్వర్లు, లచ్చయ్య, శేఖర్, మారమ్మ తదితరులున్నారు.


### తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



గాయపడిన గురుమూర్తి

**నడిగూడెం :** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి ఓ గీతకార్మికుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కాసాని గురుమూర్తి కల్లు తీయడానికి తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టు పైనుంచి కింద పడిపోవడంతో ఎడమ కాలు, చేయి విరగడంతో పాటు తీవ్రగాయాలపాలయ్యాడు. దీంతో స్థానికులు 108వాహనంలో చికిత్స నిమిత్తం కోదాడకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన గురుమూర్తిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

### భోజనశాల నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాత వెంకటేశ్వర్లు దంపతులు

**నడిగూడెం :** మండల కేంద్రంలోని శ్రీ షిర్డీసాయి మందిరంలో నిర్మిస్తున్న భోజనశాల నిర్మాణ పనులకు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాపర్తి వెంకటేశ్వర్లు లక్ష్మి దంపతులు ఆదివారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.25,116ల విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ సాయి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేస్తున్న కాలుష్యం..!

- డాంబర్ ప్లాంట్ నుంచి దట్టంగా వెలువడుతున్న పొగ
- ఇబ్బందులు పడుతున్న సమీపంలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులు, గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు



డాంబర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న పొగ

**చిలుకూరు :** ఓ డాంబర్ తయారీ ప్లాంట్ నుంచి వచ్చే పొగతో సమీప గ్రామాల్లోని ప్రజలు, ఆయా పాఠశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమీప గ్రామాల రైతులు పండించే పంటలపై త్రీవ ప్రభావం చూపుతుందని వారు వాపోతున్నారు. మండల పరిధిలోని నారాయణపురం గుట్టల్లోని గతంలో ఏర్పాటు చేసిన డాంబర్ ప్లాంట్‌లో డాంబర్ తయారీని మళ్లీ వారం రోజులుగా ప్రారంభించారు. దీంతో డాంబర్ తయారీ సమయంలో ఆ ప్లాంట్ నుంచి వస్తున్న పొగ చుట్టుపక్కల గ్రామాల పొలాల్లో విషం చిమ్ముత్తుంది. పొగతో ప్రస్తుతం నారు మడులు నల్లబారుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ డాంబర్ ప్లాంట్ పలు కారణాలతో చాలా రోజులుగా మూతపడి ఉంది. మళ్లీ తిరిగి ఇటీవల ప్రారంభించడంతో ప్లాంట్ నుంచి వచ్చే పొగతో సమీప గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాంబర్ ప్లాంట్ నుంచి పొగ పెద్ద ఎత్తున రాకుండా ఉండేందుకు నిబంధనల ప్రకారం ప్లాంట్‌లో వాటర్‌కు సంబంధించిన మిషన్ ఏర్పాటు చేయాలి. ఈ మిషన్‌తో పొగకు వాటర్ మిక్సింగ్ చేయడంతో అధికంగా పొగ రాకుండా ఉంటుంది. గతంలో ప్లాంట్ నుంచి అధికంగా పొగ వస్తుడడంతో అక్కడ సమీపంలోని మిట్స్, అక్షర కళాశాల వారు విద్యార్థులతో ఇబ్బందులు పడుతున్నామని డాంబర్ ప్లాంట్ వద్ద ధర్నా చేయడంతో ఆ సమయంలో ప్లాంట్‌లో వాటర్‌కు సంబంధించిన మిషన్ ఏర్పాటు చేశారు. దీంతో అప్పుడు పొగ తగ్గింది. కాని ప్రస్తుతం ప్లాంట్‌లో నిబంధనలు పాటించకపోవడంతో మళ్లీ పొగ అధికంగా వస్తుండడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని రెండు రోజుల క్రితం అక్కడ నిరసన తెలిపారు. అయినా యాజమాన్యం అవేవి పట్టించుకోకుండా ప్లాంట్‌ను నిర్వహిస్తున్నారు.

**పొగతో శ్వాసకోశ వ్యాధులు..**

కాగా డాంబర్ ప్లాంట్‌కు దగ్గరలో బీసీ, ఎస్సీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. అలాగే ఒక ఇంజనీరింగ్ కళాశాల ఉంది. సుమారుగా 2వేల మందికి పైగా విద్యార్థులు గురుకుల పాఠశాల, కళాశాలలో ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్లాంట్ ద్వారా వచ్చే పొగతో శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు, విద్యార్థులకు హానీ కలిగించే డాంబర్ ప్లాంట్‌ను మూయించాలని లేదా, ప్లాంట్ నుంచి పొగరాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ తమ్మనబోయిన శంకర్‌తో పాటు పలువురు రైతులు, గ్రామస్తులు ప్లాంట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.

**ఇబ్బందులు పడుతున్నాం**



డాంబర్ ప్లాంట్ నుంచి వచ్చే పొగ గ్రామంలోకి వస్తుంది. దీంతో గ్రామస్తులతో పాటు, డాంబర్ ప్లాంట్‌కు దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలలు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్లాంట్ చుట్టుపక్కల గల పొలాలు దెబ్బ తింటున్నాయి. ప్లాంట్ యాజమాన్యం కనీస నిబంధనలు పాటించడం లేదు. అధికారులు స్పందించి ప్రజలకు హానీ కలిగించే డాంబర్ ప్లాంట్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

– శంకర్, నారాయణపురం సర్పంచ్

# బోనమెత్తిన పాత చిలుకూరు



బోనాల వేడుకలో పాల్గొన్న భక్తులు

**చిలుకూరు :** మండలంలోని పాత చిలుకూరులో నూతన బొడ్రాయి, ముత్యాలమ్మ తదితర గ్రామదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించి 41రోజులైన సందర్భంగా ఆదివారం గ్రామంలో బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. 41రోజులు దీక్షలో ఉండి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డికి పరామర్శ



గోపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న శశిధర్‌రెడ్డి

**అనంతగిరి :** మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన నాయకుడు గునుకుల గోపాల్‌రెడ్డి ఇటీవల గుండె చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో ఆయనను బీఆర్ఎస్ పార్టీ కోదాడ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాసరెడ్డి, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, గ్రామపెద్దలు నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, వెంకన్న, రమేష్, దాసు, రాజు, పిచ్చయ్య ఉన్నారు.

# తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మోతె : రైతు సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**మోతె :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతులు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు మూడు పంటలు పండించి ఆర్థిక భరోసా కలిగి ఉన్నారన్నారు. కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు ఉచితంగా 24గంటల విద్యుత్ అందిస్తున ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. 24గంటల విద్యుత్‌తో పాటు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతు బంధు, కృష్ణా గోదావరి బేషన్ నుంచి సాగు నీటిని అందించడంతో సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారని అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ అందించే టీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా? కేవలం 3గంటలు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందన్నారు. రైతులను వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పానుగోటి నర్సింహారావు, ఆరె లింగారెడ్డి, మద్ది మధుసూదన్‌రెడ్డి, ఎస్‌కే జానిపాష, నవిల రామకోటయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం : రైతు వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

**బీఆర్ఎస్ హయాంలోనే 24గంటల విద్యుత్**

**నడిగూడెం :** బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు 24గంటల విద్యుత్ అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరివిరాల రైతువేదికలో నిర్వహించిన రైతుల ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు, కాలిపోయే మోటార్లు ఉన్నాయని, తెలివి లేని కాంగ్రెస్ నాయకులు 3గంటల విద్యుత్ సరిపోతుందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 3పంటలకు 24గంటల ఉచిత విద్యుత్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా, 3గంటల విద్యుత్ చాలు అనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా రైతులు ఆలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నడిగూడెం, కాగితరామచంద్రాపురం సహకార సంఘాల చైర్మన్‌లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, మండల సమన్వయకర్త పాలడుగు ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ మూర్తి ఉపేందర్, ఎంపీటీసీ రణబోతు రమాదేవి, దేవబత్తిని సురేష్ ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, బడేటి చంద్రయ్య, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, అనంతుల ఆంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను గుర్తించకపోవడం సరికాదు



మఠంపల్లి : సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



నడిగూడెంలో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

**మఠంపల్లి:** గ్రామాల్లో కరోనా సమయంలో పంచాయతీ కార్మికులు అందించిన సేవలు మరిచిపోలేనివని, ప్రభుత్వం వారి శ్రమను గుర్తించకపోవడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మఠంపల్లిలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆదివారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పంచాయతీ కార్మికులు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే జీఓ నంబర్ 60ప్రకారం రెగ్యులర్ చేసి కనీస వేతనాలు అమలుచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాండునాయక్, మండల కార్యదర్శి బాలునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, పాడిశెట్టి రాము, పంచాయతీ సిబ్బంది యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, మైసయ్య, మోతీలాల్, పిచ్చయ్య, గురువారెడ్డి, దేవదానం, వెంకటేశ్వర్లు, దావీదు, వెంకటి, నాగయ్య, అంజయ్య, బాలు, దావీదు, బాబు, లక్ష్మి, మార్తమ్మ, కోటేశ్వరరావు, శంకర్, నరసింహారెడ్డి, కుమారి, విజయ తదితరులు పాల్గొన్నారు.

**జీపీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి**

**నడిగూడెం :** గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి అనంతరం మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, పీఎఫ్, హెల్త్‌కార్డు, సౌకర్యం కల్పించాలని, వేతనం రూ.19,500లకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, సుభాని, నాగరాజు, వెంకన్న, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరింది. ముందుగా మండలంలోని కొత్త గూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ స్వీపర్ నకిరేకంటి వెంకటయ్య మృతి చెందడంతో సమ్మె వద్ద మౌనం పాటించారు. ఈ సమ్మెలో సీపీఎం మండల పార్టీ కార్యదర్శి యాకుబ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మొండివైఖరిని వీడి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జి.సత్యం, ఆర్.వెంకన్న, నర్సిరెడ్డి, కొండ సైదులు, రమేష్, ముత్తయ్య, అంజయ్య, జానయ్య, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, గోపి, కార్మికులు తదితరులున్నారు.

**జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**హుజూర్‌నగర్‌రూరల్ :** గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎల్క సోమయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 18వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషనబోయిన హుస్సేన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకన్న, రాములు, వేణు, అంజయ్య, అశోక్, అక్బర్, సాయి, రామకృష్ణ, కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు హసన్ మియా, కొండలు, నాగరాజు, ఎల్లమ్మ, మరియమ్మ, సరిత, వినోదు, వీరారెడ్డి, రాములు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులున్నారు.



గరిడేపల్లి : సమ్మెలో పాల్గొన్న కార్మికులు



హుజూర్‌నగర్ రూరల్ : సమ్మెలో మాట్లాడుతున్న ఎల్క సోమయ్యగౌడ్

## ఆర్‌ఎంపీ, పీఎంపీల సమస్యలు పరిష్కరించాలి



సభ్యత్వం, ఐడీకార్డులు అందజేస్తున్న నాయకులు

**హుజూర్‌నగర్ :** ప్రభుత్వం ఆర్‌ఎంపీ, పీఎంపీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భుజంగరావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణ పూర్తి చేసిన ఆర్‌ఎంపీలకు సర్టిఫికెట్లు అందించాలని కోరారు. సీఎం కేసీఆర్ పల్లె దవాఖాన, బస్తీ దవాఖానలలో ఆర్‌ఎంపీ, పీఎంపీలను నియమించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అనంతరం నూతన సంఘ సభ్యులకు ఐడీ, ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్, డివిజన్ అధ్యక్షుడు మన్సూర్‌అలీ, కె.సూర్యనారాయణ, షేక్ బాబు, డాక్టర్లు రమేష్‌రెడ్డి, వరుణ్, అనిల్‌రెడ్డి, సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మీరా, బ్రహ్మం, అమీనా, రామారావు, రాజు, శ్రీను, ఆదినారాయణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, లింగయ్య, జానయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ బద్ధంగా దేశాన్ని పాలించాలి



మానవహారం ఏర్పాటు చేసిన క్రైస్తవులు

**కోదాడఅర్బన్ :** దేశంలో రాజ్యాంగ బద్ధంగా పాలన సాగించాలని, కాని అలా సాగించకుండా మణిపూర్‌లో అధికార పార్టీ మత ఘర్షణలను ప్రేరేపిస్తుందని పలువురు పాస్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనలకు నిరసనగా శాంతియుత ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఖమ్మం క్రాస్‌రోడ్డులో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ.. మణిపూర్ ఘటనలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉందనే ఆరోపణలు వస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలంటే తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. క్రైస్తవ స్త్రీలను అత్యాచారాలు చేస్తూ హత్యలు చేస్తున్నారని, అనధికారికంగా సుమారు 400మంది మణిపూర్‌లో మరణించారని సమాచారం దేశవ్యాప్తంగా వస్తుందన్నారు. ఈ మారణకాండలో ఇంత మంది చనిపోయినా అక్కడ ప్రభుత్వం ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. మణిపూర్ సంఘటనలపై ప్రజా సంఘాలు, మీడియా ఎక్కడకు వెళ్లాయని, మానవ హక్కుల కమీషన్ ఈ దాడిని ఖండించడం లేదన్నారు. క్రైస్తవులపై, చర్చిలపై దాడులను అరికట్టాలని, మణిపూర్‌లో శాంతియుత వాతావరణ నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి, పాస్టర్లు వి.యేసయ్య, సుదర్శనం, సామ్యూల్, అబ్రహం, జోసఫ్‌రాజు, రూపన్‌నాయక్, రమేష్, రామారావు, సందర్‌రావు, చారిపాల్, సురేష్, వినోద్, యేసుపాదం, జకరయ్య, రవితేజ, ప్రభుదాస్, సైమన్, దానియోలు, ఆరు మండలాల క్రైస్తవ నాయకులు, నియోజకవర్గ స్థాయిలోని దైవ సేవకులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా పీర్ల ఊరేగింపు



హుజూర్‌నగర్ : పీర్ల ఊరేగింపులో పాలొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి, మహిళలు, నాయకులు

**హుజూర్‌నగర్ :** పట్టణంలో పీర్ల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని పీర్లకు గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పీర్ల ఊరేగింపులో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ముజావర్ సైదామేస్త్రీ, కాంగ్రెస్ నాయకులు యరగాని నాగన్న, తన్నీరు మల్లిఖార్జునరావు, విజయ వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, మల్లయ్య, రాము, సైదులు, రాములు, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడెంలో..**

**నడిగూడెం :** మండల కేంద్రంలో పీర్ల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రధాన వీధుల్లో పీర్లను డప్పు చప్పుళ్లతో ఊరేగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ రఫీక్ అహ్మద్, జాని, జానిమియా, నజీర్, ముస్లింలు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో పీర్లు ఊరేగిస్తున్న గ్రామస్తులు

**గరిడేపల్లి :** మండల కేంద్రంతో పాటు మండలంలోని గానుగుబండ, కుతుబుషాపురం, కట్టవారిగూడెం గ్రామాల్లో ఆదివారం పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించి ఆఖరి రోజు మోహరం నాడు ముగించనున్నారు. ఈ సందర్భంగా పీర్లను తొమ్మిదిరోజుల పాటు గ్రామాల్లో వాడవాడలో ఊరేగింపు నిర్వహిస్తారు. కార్యక్రమంలో ముజావర్ జానిమియా, నిర్వాహకులు కానుగు రాములు, యడవెల్లి నర్సింహ, తిరుమలగిరి వీరస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మించాలి



గుంతల రోడ్డును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

**నేరేడుచర్ల :** గుంతలమయంగా మారిన రోడ్డుకు వెంటనే సీసీ నిర్మాణం చేపట్టాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో నిత్యం రద్దీగా ఉండే 13వ వార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ వార్డుకు వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ వార్డును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఆయన వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, నాయకులు బాల వెంకటేశ్వర్లు, కొణతం నాగిరెడ్డి, రాంమ్మూర్తి, తాళ్ల నరేందర్‌రెడ్డి, సైదులు, మట్టయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటకృష్ణ, వీరబాబు తదితరులున్నారు.

## తెలంగాణలో బడుగుల పాలన రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

**హుజూర్‌నగర్ :** తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన పోయి బడుగుల పాలన రావాలని టీడీపీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలో మండల టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్ నేటి వరకు కూడా భృతి ఇవ్వకపోగా వారిని వంచించి మరలా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం టీడీపీ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కె.కనకరత్నం, ఉపాధ్యక్షుడిగా తమ్మిశెట్టి వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా తురక గోపిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నాగునాయక్, కె.వెంకటేశ్వర్లు, కె.నాగయ్య, ఎం.సైదులు, మస్తాన్, జి.వెంకటేశ్వర్లు, కాసీం, మహేష్, నరసయ్య పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**హుజూర్‌నగర్ :** ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు పింఛన్ రూ.3,016 నుంచి రూ.4,016కు పెంచుతూ జీవో జారీ చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గృహలక్ష్మి పథకంలో రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా దివ్యాంగ బంధు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు బి.పుల్లయ్య, ఎస్.పాపయ్య, ఐ.పిచ్చయ్య, ఎం.శ్రీను, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి ఆర్థికసాయం అందజేత

**మునగాల :** మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు దొంగరి సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట చిలుకూరు మండల పార్టీ నాయకులు బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు రాయి రవి, పార్టీ మండల నాయకులు పత్తిపాక లక్ష్మీనారాయణ, దొంగరి గోవర్ధన్, దొంగరి నాగేశ్వరరావు, దొంగరి సురేష్, దొంగరి మోహన్‌రావు, చింత సైదులు, అర్జున్‌రావు, లింగయ్య, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** మండలంలోని పానుగోడు గ్రామానికి చెందిన కొమర్రాజు సైదులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబాన్ని జేపీఆర్ ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్‌రెడ్డి ఆదివారం పరామర్శించి సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నందిపాటి సైదులు, జూలకంటి నరేష్, దుర్గయ్య, శంకర్ తదితరులున్నారు.